క్లుప్తంగా

తండాల అభివృద్ధే ధ్యేయం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి



బాపన్‌చెర్వుతండాలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: తండాల అభివృద్ధే ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బాపన్‌చెర్వుతండాకు మంజూరైన రూ.1.75కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. బాపన్‌చెర్వుతండా నుంచి జాతీయ రహదారి163 వరకు 1.20 కి.మీ దూరం బీటీ రోడ్డు సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్, వెంకట్రాములుగౌడ్, జయకృష్ణ, మల్లేశం, రాంచంద్రారెడ్డి, దేశ్యానాయక్, మాజీ సర్పంచు లక్ష్మణ్, చంద్రప్ప, గుండప్ప, హన్మంతునాయక్, ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యం



కాంగ్రెస్ నాయకులతో బాల్‌రాజ్

కుల్కచర్ల: సబ్బండ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పాటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చౌడాపూర్ మండల కేంద్రానికి చెందిన కటారి బాల్‌రాజ్, అతని సన్నిహితులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, సంక్షేమ పథకాల అమలుకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, సలీం, రాము, చిన్నయ్య, కృష్ణయ్య, నర్సింలు, శ్రీను, అంజి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయబోయే అంబేడ్కర్ విగ్రహం కోసం రూ.1లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాయకుల ఆలోచనలను సమాజానికి చేరువయ్యే విధంగా ప్రతీఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ ఆంజనేయులు, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సురేందర్, రవికుమార్ పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధన చేయండి

ఎంఈఓ వెంకట్



పలుగు తండాలో విద్యార్థి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకట్

దోమ: ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మెరుగైన విద్యా బోధన చేయాలని ఎంఈఓ వెంకట్ సూచించారు. గురువారం దోమ మండల పరిధిలోని కిష్టాపూర్, పలుగుతండా, పెద్దతండా పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థవంతమైన బోధనను అందించేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ఆపార్ ఐడీ జనరేట్ చేస్తూ జీపీ, ఈపీ, ఎఫ్‌పీతో పాటు ఎఫ్ఏ1, ఎఫ్ఏ2, ఎఫ్ఏ3, ఎఫ్ఏ4, ఎస్ఏ1 వందశాతం పూర్తి చేయాలన్నారు. అలాగే ఎఫ్ఎల్ఎన్‌లో బేస్‌లైన్, మిడ్‌లైన్ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఏ2 పరీక్షలు ప్రతి పాఠశాలలో నిర్వహించి ఈ నెల 23వ తేదీలోపు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రొగ్రెస్‌లు అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు.

కొంగు బంగారంగా భవనీమాత

నేటి నుంచి దామర్‌చెడ్‌లో జాతర

- రెండు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం
- 8 రాష్ట్రాల నుంచి తరలిరానున్న ఆధ్యాత్మిక గురువులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ పీఠాధిపతి శంకర్ స్వామిజీ

బషీరాబాద్: మండలంలోని దామర్‌చెడ్ గ్రామంలో వెలసిన అంబా భవానీ మాత 51వ జాతర ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగే జాతర కోసం ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిద్దారు. జిల్లాలోని భవానీ మాత భక్తులతో పాటు సుమారు 8 రాష్ట్రాల నుంచి భక్తులు, ఆధ్యాత్మిక గురువులు తరలివస్తారని ఆలయ పీఠాధిపతి శ్రీశంకర్ స్వామిజీ వివరించారు. స్వర్గీయ శ్రీ మాణిక్యప్ప పూజారి మాహా సంస్థానంలో అంబా భవానీ మాత దేవస్థానం ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయ పరిసరాల్లో భవానీ మాతతో పాటు భవానీ శంకరుడు, స్వయంభు శ్రీకష్టుడు, దత్తాత్రేయ స్వామి, సాయిబాబా, వినాయక, ఆంజనేయ, ఉగ్ర నర్సింహాస్వామి, మహాలక్ష్మీ, మహిశాసుర మర్ధిని, నవగ్రహాలు ప్రతిష్ఠించబడ్డాయి. ఈ దేవాలయాల సమూహానికి భవానీ నగర్‌గా నామకరణం చేశారు. ఇక్కడ అమ్మవారికి, దేవతామూర్తులకు నిత్యం పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పిస్తుంటారు. ప్రతీ పౌర్ణమికి పల్లకీ సేవ, అమావాస్య రోజు దీపారాధన నిర్వహిస్తారు. ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో లక్ష దీపోత్సవం కనుల పండువగా చేపడుతారు. ప్రతిఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున భవానీ అమ్మవారి జాతర నిర్వహించడం 1974 నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ జాతరకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఉత్తరఖండ్, తమిళనాడు, గుజరాత్ నుంచి భక్తులు, ఆధ్యాత్మిక గురువులు వస్తుంటారు. అలాగే తాండూరు నియోజకవర్గంలోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ వెలసిన అమ్మవారిని దర్శించుకుంటే వివాహం అయిన మహిళలకు సంతాన ప్రాప్తి, భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతుంది. జాతర ఉత్సవాలకు తాండూరు నుంచి ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైయివేటు వాహనాల సౌకర్యం ఉన్నాయి.


కార్యక్రమాలు ఇలా..

శుక్రవారం నుంచి శనివారం వరకు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తారు.



దామర్‌చెడ్‌లోని భవానీమాత ఆలయం

మొదటి రోజు ఉదయం 9గంటలకు మహా చండీ హోమం, ఉదయం 11గంటలకు పార్వతీపరమేశ్వరుల, శ్రీలక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు భవానీమాత అమ్మవారి పాదల చెంతకు పల్లకీ సేవ, రాత్రి 8 గంల నుంచి భజన కొనసాగుతాయి. శనివారం ప్రధాన జాతర ఉత్సవం ప్రారంభం అవుతుంది. ఆ రోజు ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, 9 గంటలకు గంగాస్నానం, ఉదయం 11 గంటలకు బోనాలు అనంతరం ఆధ్యాత్మికగురువుల ప్రవచనాలు ఉంటాయి. అనంతరం మహా అన్నప్రసాద వితరణ ఉంటుంది.



ఆలయంలో వెలసిన దత్తాత్రేయ స్వామి

రేపు వీరహనుమాన్ ర్యాలీ

కొడంగల్: వీర హనుమాన్ విజయ యాత్రను శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అవుల ఓం ప్రకాశ్, సూరారం రాకేశ్, రాజు, బాకారం శేఖర్, కానుకుర్తి హన్మంత్‌రెడ్డి, సత్యకుమార్‌లు పేర్కొన్నారు. ఈ ర్యాలీ సిద్ధనొంపు పడమటి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య రానీయొద్దని ఎంపీడీఓ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..వేసవి కాలం పూర్తయ్యే వరకు కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ రోజు గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బోరు మోటార్ల మరమ్మతులు ఎప్పటికప్పుడు చేయించాలన్నారు. ముఖ్యంగా తండాల్లో తాగునీటి సమస్యరాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు కూడా ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుశీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జయంతిని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రాముయాదవ్

ధారూరు: మాజీ ప్రధానీ స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయ్ జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ శుక్రవారం నుంచి నిర్వహించనున్న గావ్‌చలో–బస్తీ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వ కౌన్సిల్ సభ్యుడు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాముయాదవ్ పిలుపునిచ్చారు. ధారూరు మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు రాజునాయక్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన క్రియాశీల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా అంతట మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి నిర్వహిస్తున్నామని, జిల్లా, మండల, గ్రామ నాయకులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు ఎం. రమేశ్, రవీందర్‌గౌడ్, నాయకులు వెంకటయ్య, కృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, విశ్వనాథం, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గావ్‌చలో–బస్తీచలో

అటల్ బిహారి వాజ్‌పేయ్ జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో గావ్‌చలో–బస్తీచలో కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నామని జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఇళ్లను సందర్శించడం, పశువైద్యశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వీధుల్లో స్వచ్ఛత కార్యక్రమం, దేవాలయం, ఆస్పత్రులు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల ప్రాంతాల్లో పర్యటించి శుభ్రపరచనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



తాండూరు టౌన్: ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు



పరిగి: రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

తాండూరు టౌన్: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు గురువారం తాండూరు ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను విడుదల చేయాలని, ఒంటరి మహిళల, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, చిలకవాగును కబ్జా చెర నుంచి రక్షించాలని, రాయల్టీ లేకుండా తాండూరులోకి ప్రవేశిస్తున్న నాపరాయి లారీలపై చర్యలు తీసుకోవాలని, కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రవీందర్, అనంతయ్య, సురేష్, అబ్దుల్లా, జగదాంబ, పుష్ప, ఖాదర్, విమలమ్మ పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..

గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక గాంధీచౌక్‌లో ఆందోన చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తోందని బీజేపీని దుయ్యబట్టారు. నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు.

సీపీఎం నిరసన..

పరిగి: కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై భారాన్ని మోపుతుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని బస్టాండ్ ఎదుట గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్యాస్ ధరను పెంచడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 2014కు ముందు రూ.75 ఉన్న పెట్రోల్ ధర ప్రస్తుతం రూ. 110కి పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. గతం కన్న బ్యారల్ ధర తగ్గిన కేంద్రం ఎందుకు పెంచుతుందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, సత్తయ్య, మొగులయ్య, బాల్‌రాజ్, జంగయ్య, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలల ప్రారంభానికి సిద్ధం చేయాలి

ఎంఈవో విజయరామా రావు

దుద్యాల్: వచ్చే విద్యా సంవత్సరానికి ఏరకూప దుస్తువులు సిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారి విజయరామా రావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా సంఘాలకు ఏకరూప దుస్తువులు కుట్టేందుకు క్లాత్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని ప్రతీ విద్యార్థికి నూతన ఏకరూప దుస్తువులు పంపిణీ చేయడమే లక్ష్యంమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్ కుమార్, కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, మాజీ సర్పంచ్ ఖాజీ, దుద్యాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన దుస్తులకు కొలతలు షురూ

బొంరాస్‌పేట: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు 2025–26 విద్యా సంవత్సరానికి నూతన ఏకరూప దుస్తులు అందించేందుకు కొలతలు ప్రారంభించారు. గురువారం మండల పరిధిలో ఎన్కేపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1నుంచి 7వ తరగతి విద్యార్థుల కొలతలు తీసుకున్నారు. స్థానిక మహిళా సంఘాలకు ఈ నెల 4న క్లాత్ అందజేశారు. గ్రామంలో 31 స్వయం సహాయక మహిళా సంఘాలుండగా గ్రామంలోని పలువురు మహిళా దర్జీలకు కుట్టు పనులు అప్పగించామని గ్రామ సంఘం అధ్యక్షురాలు పెద్దకుర్వ బసమ్మ తెలిపారు. ఇందులో హెచ్‌ఎం జ్యోతి, పరమేశ్వరి, ఉపాధ్యాయులు మహేశ్, శివనీల, సంతోష, గ్రామ సంఘం బుక్‌కీపర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



దుద్యాల్: మహిళా సంఘాలకు క్లాత్ పంపిణీ చేస్తున్న విజయరామా రావు

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తే ఊరుకోం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి

యాలాల: కేంద్రంలో బీజేపీ సర్కార్ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడికొండ నర్సిరెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని ముద్దాయిపేట, సంగాయగుట్ట తండా, అచ్యుతాపూర్ తదితర గ్రామాల్లో జై భీమ్..జై బాపు..జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని ఉద్దేశించి మాట్లాడిన మాటలు క్షమించరానివన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించేలా, బీజేపీ సర్కార్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అధికార మదంతో బీజేపీ నాయకులు భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశం, కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్‌బాబా, మాజీ సర్పంచ్‌లు బస్వరాజ్, మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు రాజే, శ్రీనివాస్, ఖాసీం, నాయకులు ఆరిఫ్, బస్వరాజ్, మహిపాల్, రఘురాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎల్లప్ప, బలరాం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కులం, మతాల మధ్య చిచ్చుపెడుతుంది..

తాండూరు రూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రజల మధ్య కులం, మతం పేరుతో చిచ్చుపెడుతుందని కాంగ్రెస్ తాండూరు అధ్యక్షుడు జెన్నె నాగప్ప ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని నారా యణపూర్, వీరశెట్టిపల్లి, గోనూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగప్ప మాట్లాడుతూ..బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. బీజేపీ సంక్షేమాన్ని విస్మరించి కులాలు, మతాలను విభజించే ప్రయత్నం చేస్తోందన్నారు. అనంతరం గ్రామాల్లో గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్, నాయకులు పురుషోత్తంరెడ్డి, జర్నప్ప, రాందాస్, వడ్డె శ్రీను, విజయ్‌కుమార్, జగదీశ్, రాము తదితరులు పాల్గొన్నారు.



యాలాల: ముద్దాయిపేటలో ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు



తాండూరు రూరల్: గోనూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత..

కుల్కచర్ల: రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో జై బాపు, జై సంవీధాన్, జై భీమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిరుపేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి గాంధీ, అంబేడ్కర్ లాంటి మహనీయులు కృషిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షుడు భరత్‌కుమార్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, చంద్రభూపాల్, కృష్ణయ్య, సోమలింగం, భాస్కర్, బాలకృష్ణయ్య, అంబాదాస్, అనంతయ్య, భీమయ్య, యాదయ్య పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కొడంగల్ రూరల్: విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిట్లపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి శిబిరాలతో ప్రజలకు మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రాప్‌ఔట్స్‌ను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు, స్వచ్ఛభారత్, చెట్లునాటే కార్యక్రమం తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ప్రజలు స్వచ్ఛతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

మోమిన్‌పేట: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 15మంది లబ్ధిదారులకు రూ.11,70,000ల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యానికి గురైతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా కూడా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, సుభాష్‌గౌడ్, సిరాజొద్దీన్, చంద్రయ్య, గిరిసింగ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని దుద్యాల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన నీలి విఠల్, రాథోడ్ బిల్యా నాయక్‌లకు రూ.90,500ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ల మొగులయ్య, రాహుల్, చెన్నరెడ్డి, సాల్యానాయక్, రథన్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మోమిన్‌పేట: బాధితునికి చెక్కు అందిస్తున్న మహేందర్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

• పీహెచ్‌సీ నిర్మాణానికి భూమి సేకరణ

దుద్యాల్: హకీంపేట్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి దుద్యాల్ తహసీల్దార్ కిషన్ గురువారం భూ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులోని 252 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో 10 గుంటల భూమి సేకరించినట్లు తెలిపారు. త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, సర్వేయర్ మహేశ్, ఆర్అండ్‌బీ ఏఈ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

• సకాలంలో సర్టిఫికెట్ల జారీ

యాలాల: వివిధ పనుల కోసం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, సామాన్యులు మీసేవలో దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్లను సకాలంలో జారీ చేస్తామని యాలాల డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఇటీవల నగరం నుంచి డీటీగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసంలో లబ్ధి పొందేందుకు చాలా మంది కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వీటితో పాటు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

పరామర్శ

కుల్కచర్ల: కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలముకుందం మాతృమూర్తి లక్ష్మిదేవమ్మ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇబ్బందికర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తబలిజ రాజు, మాలె కృష్ణయ్య, కటికె నర్సింలు, జె.వెంకటయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

• 12న మిర్యాణంలో పూలతోట జాతర

తాండూరు రూరల్: తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామ సమీపంలో తెలంగాణ–కర్నాటక సరిహద్దులోని మిర్యాణ్ గ్రామంలో ఈ నెల 12వ తేదీ శనివారం పూలతోట జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూలతోట జాతర సందర్భంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు అగ్ని ప్రవేశం, సాయంత్రం 4 గంటలకు రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

• గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేయాలి

పూడూరు: గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సెన్సార్‌బోర్డు సభ్యుడు మల్లేశ్ పటేల్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని మన్నేగూడలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికి చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, మండల అధ్యక్షుడు రాఘవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య, శ్రీశైలం, నాయకులు అనీల్, కృష్ణచారి, రాఘవేందర్‌రెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

• అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కుల్కచర్ల: అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కామునిపల్లి పంచాయతీ కార్యదర్శి శైలజ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలం కామునిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్ పండరీబాయి, కామునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, ఉపాధ్యాయులు రజిత, లలిత, కవిత, ఆశకార్యకర్త బాలమణి, తదితరులు పాల్గొన్నారు.